హైదరాబాద్ వార్త

15న సెక్రటేరియేట్ ముట్టడి : ఎంపి ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, జూలై 7 ప్రభాతవార్త: సమగ్ర కులగణన,రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం ఈ నెల 15న సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు నివ్వడంతో పాటు కామారెడ్డి, యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు.ఆదివారం మధ్నాహ్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛలో సెక్రటరియేట్ వాల్ పోస్టర్‌ను ఆర్. కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ సమగ్ర కులగణన చేస్తామని,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6నెలలు గడిచినా ఎందుకు కాలయాపన చేస్తుందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కొనుగోలు చేసి తన సీటును పదిలం చేసుకునే పనిలో సీఎం పడ్డారని ఆరోపించారు. సమగ్ర కులగణన, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ కోసం ఇటు బీసీ జనసభ, అటు నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా సీఎం ఏ మాత్రం పట్టించుకోవడంలేదన్నారు. బీసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మెడలు వంచి వాగ్దానాలను అమలు చేయించాలంటే, జులై 15న జరిగే సెక్రటేరియేట్ ముట్టడిని సంఘాలు అన్ని జయప్రదం చేయాలని కోరారు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ.జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, అడ్వకేట్ జేఏసీ అధ్యక్షులు లొడంగి గోవర్ధన్, అల్లంపల్లి రామకోటి, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్, కొంపల్లి రాజు, ఒ.యూ విద్యార్థి నాయకుడు లింగం శాలివాహణ, కొంగర నరహరి పాల్గొన్నారు.

నిషేధిత ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న వారిపై ఉక్కుపాదం

నగరంలో పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులే లక్ష్యంగా నిషేదిత ఈ-సిగరెట్లు
ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు...రూ.8లక్షల విలువైన పరికరాలను స్వాధీనం

హైదరాబాద్ జూలై 7 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిషేదిత ఈ-సిగరేట్ల విక్రయిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించడంతో చట్టపరంగా తీసుకునే చర్యలు ప్రారంభమైంది. హైదరాబాద్ నగరంలో పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులే లక్ష్యంగా నిషేదిత ఈ-సిగరేట్లు విక్రయిస్తున్న తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ జాఫర్(25) సమాచారం అందడంతో అరెస్తు చేసి నిందితుడి నుంచి రూ.8లక్షల విలువైన ఈ-సిగరెట్ల పరికరాలను స్వాధీనంచేసుకున్నారు. టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ వివరాలు వెల్లడించరు. విద్యార్థికో కోడ్ కేటాయించి వీటిని చేరవేస్తున్నట్లు టీజీన్యాబ్ పోలీసులకు సమాచారం అందగానే డిఎస్పీ చల్లా శ్రీధర్, ఇన్స్పెక్టర్ సంతోష్‌కుమార్, ఎస్ఐ షేక్ బురాన్, కాలాపత్తర్ పోలీసులతో కలిసి గుట్టుచప్పుడు కాకుండా దాడులు నిర్వహించి గుట్టురట్టుచేశారు. ప్రధాన నిందితుడు మహ్మద్ జాఫర్ బైక్‌ట్యాక్సీ డ్రైవర్ నగరంలోని షేక్‌పేట్ నివాసి అయిన అహ్మద్‌తో కలిసి విద్యార్థులను ఈ-సిగరేట్‌ల ద్వారా ఆకట్టుకునే విధంగా విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.అహ్మద్‌తో కలిసి విద్యార్థులకు ఈ-సిగరెట్లు చేరవేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రముఖ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు పేరు రాస్తే దొరికిపోతారనే ఉద్దేశ్యంతో ఒక్కొక్కరికి ఒక్కో కోడ్ కేటాయించారు. ఈ-సిగరేట్ల విషయంలో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు సృష్టించి వివిధ రకాల బ్రాండ్లతో పిల్లలకు దగ్గరయ్యారు. ఈ-సిగరేట్లు, వేప్స్ కొనుగోలు చేసే వారికి వాట్సాప్ ద్వారా సందేశం పంపి కేటాయించి కోడ్, సందేశంతో సరిపోల్చుకున్నాకే రంగంలోకి దిగుతున్నారు. పోలీసుల కంటపడకుండా విద్యార్థులు సూచించిన ప్రాంతాల్లోనే అందజేస్తున్నారు. యూపిఐ వాలెట్ ద్వారా నగదు లావాదేవీలు చేస్తున్నారు. టీజీన్యాబ్ ఫోన్ నెంబరుకు వచ్చిన సమాచారం ఆధారంగా నిఘా ఉంచిన పోలీసులు జాఫర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నివాసంలో 538 ఈ-సిగరేట్, వేప్స్ రూ.500కు కొనుగోలు చేసి రూ.2వేలు, రూ.3వేలకు విక్రయిస్తున్నారు. ఈ సిగరేట్లకు అలవాటుపడిన పిల్లలు మరింత కిక్‌కోసం తర్వాత గంజాయికి అలవాటుపడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించారు. నగరాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు మత్తుపదార్థాల సమాచారాన్ని 8712671111 నెంబరుకు సమాచారాన్ని అందించాలని సూచించారు.

జూబ్లీహిల్స్ నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ వరకు భారీ ర్యాలీ

రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్ళు..పాత రోజులు గుర్తు చేసుకున్న స్థానికులు

వంజగుట్ట, జూలై 7 (ప్రభాతవార్త): తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు ఏపీ సీయంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారిగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేస్తున్న సందర్భంగా నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్ లోని తన నివాసం నుండి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేయుచున్న సందర్భంగా అభిమానులు వందలాదిగా ఎదురేగి ఘన స్వాగతం పలికారు. జూబ్లీహిల్స్ నివాసం నుండి ఎన్టీఆర్ ట్రస్ట్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కాన్వాయ్ ట్రస్ట్ భవన్ సమీపానికి చేరుకునే సమయంలో టీటీడీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీగా ఎదురేగడమే కాకుండా మహిళలతో బోనాలు ఎత్తించి సాంప్రదాయబద్ధ రీతిలో స్వాగతం పలికారు. డబ్బు వాయిద్యాలు, బాణా సంచా పేలుళ్ళతో బంజారాహిల్స్ ప్రాంతం అంతా మారుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. చాలా కాలం తర్వాత ట్రస్ట్ భవనన వద్ద సందడి వాతావరణం కనిపించిందని స్థానికులు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం అభిమానులు ట్రస్ట్ భవన్ వద్దకు చేరుకుని తమ అభిమాన నాయకుడిని చూసి కేరింతలు కొట్టారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..

పేట్‌బషీరాబాద్, జూలై 7, ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో ఒక వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ధర్మేశ్ కథనం ప్రకారం ఎపికి చెందిన దండు అప్పల్ రాజు(42) భార్య రాజేశ్వరితో పాటు తన ఇద్దరు పిల్లలతో కలిసి గత కొన్నేండ్ల కిందట నగరానికి వలస వచ్చి దూలపల్లిలో అయ్యప్ప కాలనీలో నివాసం ఉంటూ వృత్తిరీత్యా డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అప్పల్ రాజు మద్యానికి బానిసకావడంతో ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మనస్థాపానికి గురై శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ ఆసుపత్రికి తరలించి, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభోగం అమ్మవారికి తొలిబోనం

భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన గోల్కొండ బోనాల జాతర...పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్. ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల నృత్యాలు... లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనసందోహం... చల్లంగా చూడుతల్లి అంటూ వేడుకున్న భక్తులు.

మెహిదీపట్నం, జూలై 7, ప్రభాతవార్త : భాగ్యనగరం బోనమెత్తింది. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన శ్రీ జగదాంబిక మహం కాళి అమ్మవారికి తొలిబోనం సమర్పణతో బోనాలు ఉత్సవాలు నగరంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆదివారం లంగర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన శ్రీగోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవానికి దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణాశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మొదట పాతబస్తీ లాల్‌దర్వాజకుచెందిన గాజుల అంజయ్య ఆధ్వర్యంలో బంగారు బోనం సమర్పించడంతో రాష్ట్ర మంత్రులు బంగారు బోనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి జోగిని శ్యామలకు ఎత్తారు. అనం తరం లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బారీ తొట్టెలకు, తొలిబోనంగా పిలిచే నజర్ బోనా లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. దీంతో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల నృత్యాలు, డప్పువాయిద్యాలు, భక్తజనసందోహం నడుమ తొట్టెల ఊరేగింపు లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి గోల్కొండ కోట వరకు సాగింది. గోల్కొండ చోటా బజార్‌లోని అనంతచారి ఇంట్లో కొలువుదీరిన ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి షావలో అక్కడ నుంచి ఊరేగింపుగా కోటపైకి తరలించారు. భక్తులతో గోల్కొండ కోట కిక్కిరిసి పోవడంతో గోల్కొండ పరిసర ప్రాంతాలన్ని ఆధ్యా త్మిక శోభను సంతరించుకున్నాయి. లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనసందోహం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు.

భారీ తొట్టెల ఊరేగింపు...

గోల్కొండ బోనాల ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా తయారు చేయించి తీసుకొచ్చే తొట్టెలను గౌళిపుర నుంచి తీసుకురావడం జరిగింది. సంప్రదాయం ప్రకారం గత 40 సంవత్సరాలుగా భారీ తొట్టెలను తయారు చేసి గోల్కొండ బోనాలకు సమర్పించడం జరుగుతుందని నిర్వాహకులు ప్యారసాని ప్రకాష్ తెలిపారు. ఈ తొట్టెల 5 ఫీట్ల వెడల్పు, 30 ఫీట్లఎత్తుఉందన్నారు. దీనిని తయారు చేయడానికి 15 రోజులు పడుతుందని తెలిపారు.

భారీ పోలీస్ బందోబస్తు.

ప్రతిష్టాత్మాకమైన బోనాల ఉత్సవాల కోసం సౌత్ అండ్ వెస్ట్ జోన్ డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా 650 మంది పోలీసు సిబ్బందితోపాటు, నలుగురు ఏసీపీలు, 25 మంది సీఐలు, 55 మంది ఎస్ఐలు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, మఫ్టీ పోలీసులు, అశ్వకదళం, 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులు కోటపై వెల్లేందుకు బారికేడ్లు, మహిళలకు ప్రత్యేక లైన్‌లు ఏర్పాటు చేశామని వివరించారు.

తాగునీటి సదుపాయం, ముస్లిల స్వాగతం

లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి గోల్కొండ ప్రధాన రహదారి వెంట బోనాల జాతరలో పాల్గొన్న భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ జల మండలి ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి ప్యాకెట్లను అందజేయగా, గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి దేవాలయ బోనాల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను అందజేశారు. ఫతేదర్వాజ వద్ద ఉన్నటువంటి దర్గా వద్ద ముస్లీం సోదరులు బోనాల ఉత్సవాలకు స్వాగతం పలికి సోదరభావం చాటుకున్నారు. ఈ బోనాల ఉత్సవాలలో దేవాలయ కమిటీ చైర్మన్ కె.అరవింద్ మహేష్ కుమార్, కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ జీవన్‌సింగ్, వివిద శాఖల అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం

మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్

బేగంపేట, జులై 7, ప్రభాతవార్త : తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబైంది. నగరంలో ఆషాడ మాసంలో నెల రోజుల పాటు అంగ రంగ వైభవంగా బోనాల ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఆదివారం లష్కర్ బోనాల జాతరలో భాగంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఆషాడబోనాల మహోత్సవాలలో మొదటి ఘట్టం, ఘటోత్సవం, ఎదుర్కోలు ఉత్సవాలను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ప్రారంభించారు. ముందుగా శ్రీఉజ్జయినీ మహంకాళీ అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.బోనాల ఉత్సవాల కోసం ఈ ఏడాది ప్రభుత్వం 20 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు చెప్పారు. ప్రజలంతా బోనాల ఉత్సవాలకు సహకరిస్తేనే పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని అన్నారు. ఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర ఉత్సవాలు తొలి ఘట్టం ఘటాల ఊరేగింపును ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు ప్రారంభించారు. అమ్మ వారి అలంకార వస్తువులను మంత్రుల చేతుల మీదుగా అందజేసారు. గతం కంటే ఘనంగా ఉత్సవాలను నిర్వహించేందుకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలియజేసారు. ఘటాల ఊరేగింపులో మంత్రి పొన్నం ప్రభాకర్ ఒగ్గు డోలు కొట్టి భక్తుల్లో ఉత్సాహం నింపారు. మంత్రులకు ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఉదయం వేణుమాధవ శర్మ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతి స్వామి ఆధ్వర్యంలో ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో మహాకాళీ అమ్మ వారు, మాణిక్యాల మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారి ని దర్శించుకునేందుకు ఆలయానికి పోటెత్తారు.

మహాకాళీ ఆలయంలో ఘటోత్సవాన్ని ప్రారంభించిన మంత్రులు కొండా,పొన్నం.

అంటు రోగాల నుంచి కాపాడాలని కోరుతూ ....

అంటు రోగాల నుంచి మమ్మల్ని చల్లంగా కాపాడు తల్లీ అంటూ భక్తులు బోనాల ఉత్సవాల్లో అమ్మ వారిని దర్శించుకుని బోనం సమర్పించి వేడుకుంటారు.పసుపు,కుంకుమ,వేప మండలతో అలంకరిం చిన మట్టి కుండలో బోనం (అన్నం) పెట్టి గ్రామ దేవతలకు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.

బోనం...

భోజనం ప్రకృతి,బోనం వికృతి.బోనం అంటే భోజనం.ప్రజలు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం.దీన్ని కొత్త కుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామ దేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు.చిన్న ముంతలో పానకం పోస్తారు.దానిపై దివ్వె పెట్టి బోనం జ్యోతి వెలిగించి జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు.వేట పోతు మెడలో వేప మండలు కట్టి వ్యాధి నిరోధక శక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా అమ్మ వారి ఆలయానికి తరలి వెళ్లి బోనం సమర్పిస్తారు.ఇలా బోనాల సమర్పించడం వల్ల దేవతలు శాంతించి అంటు వ్యాధులు రాకుండా కాపాడుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

1814 నుంచి లష్కర్ బోనాలు...

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో 1814 నుంచి బోనాల ఉత్సవాలు కొనసాగుతున్నాయి.ఈనెల 21న బోనాలు, 22న భవిష్యవాణి(రంగం) కార్యక్రమం, అంబారీపై ఊరేగింపు, ఫలహారాం బండ్ల ఊరేగింపులు ఉంటాయి.

ఘటం.....

అమ్మ వారి ఆకారంలో అలంకరించిన రాగి కలశాన్ని ఘటం అని అంటారు.సాంప్రదాయక వస్త్రధారణ,ఒంటిపై పసుపు కలిగిన పూజారి ఈ ఘటాన్ని మోస్తాడు.పండుగ మొదటి రోజు నుంచి చివరి రోజు నిమజ్జనం దాకా ఈ ఘటాన్ని డప్పుల మేళ తాళాల నడుమ రోజుకో ప్రాంతంలో ఊరేగింపు నిర్వహిస్తారు.అమ్మ వారిని చూసేందుకు రాలేని భక్తులు తమ వీధిలోకి వచ్చే అమ్మవారి రూపాన్ని దర్శించుకునే అవకాశం ఘటం ఊరేగింపుతో వారికి కల్పిస్తారు.

మందులు కొనలేక ... రోగాలు తగ్గక

ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత
ప్రైవేట్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి
అంచనాలకు మించి రోగుల తాకిడి

హైదరాబాద్, జూలై 7 ప్రభాతవార్త : సీజనల్ వ్యాధులతో ప్రజలు పడుతున్న అన్ని ఇన్నికాదు. రోగాలతో బాధలు పడుతుండగా మరోవైపు రోగాలుతగ్గించుకోవాలంటే వందలాది రూపాయలు వెచ్చించి రోగాన్ని నయం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆర్థికంగా ఉన్నవారు ఇలాంటి వాటిని ఎదుర్కొంటున్నప్పటికి నిరుపేదలు మాత్రం రోగాలలో సహవాసం చేయాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి కదాని వెళితే అక్కడా మందుల కోసం వందలాదిరూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి. పది రోజుల పాటు వాడాలని వైద్యులు మందులు రాస్తున్నప్పటికీ ఒకటి రెండు రోజులకే మందులు అందుతున్నాయి. అంతేకాకుండా అన్ని రకాల మందులు లభించకపోవడం నిత్యకృత్యంగా మారింది. రోగులకు సరిపడా మందులు అందకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలంటే సాహసమే అన్నట్లుగా భావిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవుట్ పేషెంట్‌లుగా వచ్చిన వారి పరిస్థితి ఇలా ఉంటే అడ్మిట్ అయినవారి పరిస్థితి మరింత ఘోరంగా ఉంటోంటి. పేరుకు ప్రభుత్వ ఆసుపత్రులే అయినప్పటికి మందులకు మాత్రం వేల రూపాయలు ఖర్చుపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రోగులు, వారి బంధువులు వాపోతున్నారు. వారాలతరబడి వాడాల్సిన మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో రోజులకు కూడా లభించడం లేదు. అదీ పూర్తిస్థాయి మందులు లభించడం లేదు. ఆరేడు రకాల మందులు రాస్తే అందులో రెండు, మూడు రకాలు మాత్రమే లభిస్తుండగా మితావి ప్రైవేట్ మెడికల్ షాపులలో కోనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి. అదేమని ప్రశ్నిస్తే మందులు స్టాక్ లేవు అనే సమాధానం. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ఇదే పరిస్థితి నెలకొంది. నగరంలో ప్రధాన దవాఖానలైన ఉస్మానియా, గాంధీలలోనూ రోగులు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రోగికి కనీసం 5వందలు వెచ్చించి మందులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ప్రైవేట్ మందుల దుకాణాల వద్ద నిత్యం రోగులు క్యూలు కట్టే పరిస్థితి. ప్రభుత్వమే మందులు ఉచితంగా ఇవ్వగతిగితే ఇక్కడ ప్రైవేట్ మెడికల్ షాపులు ఎందుకుంటాయని ప్రశ్నిస్తున్నారు.

అంచనాలకు మించి రోగులు రావడం.....

ఉస్మానియా, గాంధీ దవాఖానలలోఉన్న పడకలకు మించి రోగులు వస్తుండడం, కొన్నిసార్లు బెడ్‌లు కూడా దొరకనంతగా రోగుల తాకిడి ఉండడం జరుగుతుంది. ఈ ఆసుపత్రులకు టీజీఎంఎస్ ఐడీసీ మందులను సరఫరా చేస్తుంటుంది. కాగా కొన్నిసార్లు అత్యవసర పరిస్థితిలో కొంత శాతం మేరకు ఆసుపత్రి అధికారులు కవాల్సిన మందులను కొనుగోలు చేస్తుంటారు. అధికారుల అంచాలకు మించి రోగులు వస్తుండడంతో రోగులకు అవసరమైన మందులను సరఫరా చేయలేకపోతున్నాయి. ఉస్మానియాలో దాదాపు వెయ్యికి పైగా పడకలు ఉండగా 15వందలకు పైగా రోగులు వస్తున్నారు.అలాగే సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో కూడా ఉన్న పడకలకంటే రెట్టింపు రోగులు వస్తున్నారు. అంతేకాకుండా రోగాల సీజన్‌లో మరింత ఎక్కువ సంఖ్యలో రోగులు వస్తున్నారు. దీంలో రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉండడం లేదు. ఇదిలా ఉండగా కొందరు వైద్యులు ప్రైవేట్ మెడికల్ దుకాణాదారులతో లోపాయికారిగా ఒప్పందం కుదుర్చుకొని మందులు రాస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అందరు వైద్యులు కాకపోయినా కొన్ని విభాగాలకు చెందిన కొందరు వైద్యులు ఇలాంటివి చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం ద్వారా దొరికే మందులు రాయకుండా కేవలం ప్రైవేట్‌లో దొరికే మందులు రాస్తూ కాసులు రాల్చుకుంటున్నారని చెప్పుకుంటున్నారు.

గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదు అందడంతో ఉన్నతాధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు. కొందరి స్వార్థం వల్ల పేద రోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మందులు కొనుగోలు చేయలేక నెల రోజులకు మందులు రాస్తే కేవలం వారం, పది రోజులకు మాత్రమే మందులు వాడుతుండడంతో రోగాలు తగ్గక సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు.



చిన్నతోకట్టలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నా : ఎమ్మెల్యే

కంటోన్మెంట్, జూలై 7 ప్రభాతవార్త : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం బస్తీ పర్యటనలో భాగంగా బోయిన్‌పల్లి ఒకటవ వార్డు, చిన్నతోకట్ట, సంజీవయ్యనగర్‌లలో పర్యటించారు. తోకట్టలోని శ్రీదేవి పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. సంజీవయ్యనగర్ కమ్యూనిటీహాల్‌ను పరిశీలించారు. బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి బస్తీల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. కమ్యూనిటీహాల్‌లో అవసరమైన వసతులను ఏర్పాటు చేయస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్, ఆనంద్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, ముప్పిడి మధుకర్, బలవంత్‌రెడ్డి, హరికృష్ణ ఇతర నేతలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా...

కంటోన్మెంట్, జూలై 7 ప్రభాతవార్త : కంటోన్మెంట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందజేసేందుకు తగిన చర్యలు తీసుకుంటానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు. కంటోన్మెంట్‌లో వార్డు 8లో తెలంగాణ తోటి, మేతర కమ్యూనిటీ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అమర్‌రాజు, ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి, జయప్రకాష్, కదిరవన్, నరసింహ, బాలరాజుగౌడ్, శ్రీనివాస్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు అందజేయాలి : సిపిఎం

అడ్డగుట్ట, జూలై 7 ప్రభాతవార్త : నగర శివార్లలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కాంప్లెక్స్ కరెంట్, తాగునీరు, లిఫ్ట్, రోడ్ల సదుపాయం కల్పించాలని సీపీఎం నాయకుడు ఎం. అజయ్‌బాబు డిమాండ్ చేశారు. బస్తీబాట కార్యక్రమంలో బాగంగా పలు డిమాండ్‌లు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గుర్తించడం, పేదల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం తక్షణమే అందించాలని కోరారు. అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు, కార్డులు ఉన్నవారికి సన్నబియ్యం, మెట్రోరైల్ చార్జీలను తగ్గించాలని, ఎంఎంటీఎస్ రైళ్లపై నిర్లక్ష్యం వీడాలని, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, అర్హులందరికి రూ. 5వందలకే గ్యాస్ సిలిండర్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో ఆర్ మల్లేష్, షేక్ ఫాతిమా, నర్సింగ్‌రావు, ఎండీ పాషా,శంషాద్‌బేగం, ఎండీ పాషా, మోహన్, శ్రీనివాస్, జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తాం

చార్మినార్, జూలై 7 ప్రభాతవార్త : అన్ని విధాల వెనుక బడిన పేద విద్యార్థులకు నార్‌నౌల్ అగర్వాల్ సమితి (హైదరాబాద్-సికింద్రాబాద్) ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ అంద జేయనున్నామని సంస్థ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మిట్టికాషేర్‌లోని సమితి కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి బీద విద్యార్థులకు సమితి తరపున ఉపకార వేతనాలు అందిస్తున్నామని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. జూలై 20 నుంచి 25వ తేదీవరకు జరగనున్న యాత్రపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు రాజేష్ అగర్వాల్, రవీందర్ అగర్వాల్, సరిత అగర్వాల్, విశాల్ బననసల్,అనుపమ అగర్వాల్ పాల్గొన్నారు.

పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

పోచమ్మతల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

అమ్మవారి సన్నిధిలో మైనంపల్లి

అల్వాల్, జూలై 7 ప్రభాతవార్త: అల్వాల్ సాయిరెడ్డి కాలనీ పోచమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయం వెలిసి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వార్షికోత్సవాన్ని కాలనీవాసులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని దర్శించిన మైనంపల్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దిలిప్, ఉపాధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జగన్నాథ్ స్వామి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జగన్నథస్వామిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్

జీడిమెట్ల, జూలై 7, ప్రభాతవార్త : సుభాష్‌నగర్‌లోని జగన్నాథ్ స్వామి దేవాలయంలో జరుగుతున్న స్వామివారి ఉత్సవాలలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు శేషులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణ భక్తులకు లేదా విష్ణు భక్తులకు ఈ దేవాలయం ఎంతో ప్రియమైందని, ఆలయ విగ్రహాలు చెక్కతో తయారుచేసి ఉండటం ఇక్కడి ప్రత్యేకత అని, ఆలయంలో శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరామ సమేతంగా దర్శనమిస్తారని అన్నారు. ఈ దేవాలయం నిర్వహించే రథయాత్ర లేక రథ ఉత్సవానికి ప్రసిద్ధి చెందిందని, ఇందులో మూడు ప్రధాన విగ్రహాలను ఎంతో గొప్పగా, అందంగా అలంకరించి రథాలపైన సుభాష్‌నగర్ వీధుల్లో ఊరేగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు శేషు, దేవాలయ అధ్యక్షులు అనంత్ కుమార్ పాండ, ప్రశాంత్ కుమార్, నరేంద్ర కుమార్ దాస్, సమీర్ చంద్ర మహంతి, శివ శంకర్ శెట్టి, హేమంత్ కుమార్ సాహు, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సూరారం కాలనీలో ఉచిత వైద్యశిబిరం

జీడిమెట్ల, జూలై 7, ప్రభాతవార్త : సూరారం కాలనీలోని రామ్‌లీలా మైదానంలో లైఫ్‌స్పాన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ వారి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంప్‌ని ఆదివారం 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైఫ్‌స్పాన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత హెల్త్ క్యాంప్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌స్పాన్ హాస్పిటల్ డాక్టర్స్, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మంగ, విజయ్ రాజుగౌడ్, జహంగీర్, శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ పంపిణీ

నాచారం, జూలై 7 ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆఫ్ నాచారం ఆధ్వర్యంలో ఉచితంగా వెస్లీ స్కూల్ పిల్లలకు స్టీల్ వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.కృష్ణప్రసాద్, విడిజీ..1 ఇన్నారెడ్డి, విడిజి...2 కల్లెం కృష్ణారెడ్డి,టెంపుల్ చైర్మన్ కృష్ణారెడ్డి, డిఎస్‌సి శేఖర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ బి.సదానందంతో పాటు స్టీల్ బాటిల్స్ డోనర్ జోన్ చైర్మన్ నందికొండ శ్రీనివాస్ రెడ్డి, వెస్లి స్కూల్ ఫౌండర్ రామప్ప, స్కూల్ హెడ్ మాస్టర్ రాజ్యలక్ష్మి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని సూచిస్తూ అవగాహణ కల్పించారు.

మంత్రముగ్ధులను చేసిన రమాదేవి గాంధారీస్వగతం

రవీంద్రభారతి, జూలై 7 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ శ్రీసాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడి డాన్స్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రఖ్యాత నాట్యగురువు, సంస్థ డైరెక్టర్ కళాశ్రీ డా. పి.రమాదేవి స్వీయ కొరియోగ్రఫీలో గాంధారీ స్వగతం కూచిపూడి నృత్యరూపకం ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం మీనాక్షి అమ్మ మనువరాలు ఎ.పి.నివేదిత నాయర్ సోలో నృత్యప్రదర్శన నయనానందకరం గావించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత డా. వేదాంతం రామలింగశాస్త్రి విశిష్ట అతిథులు పద్మశ్రీ ఉమామహేశ్వరి, డా. మామిడి హరికృష్ణ, యజ్ఞకంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు, కేంద్ర

గాంధారీస్వగతం నృత్యరూపకంలో ఒక దృశ్యం

సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత డా. కళాకృష్ణ, సంస్థ డైరెక్టర్, డా. పి.రమాదేవి తదితరులతో కలిసి కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ నాట్యగురువు డా. భాగవతుల సేతురాం దంపతులను ఘనంగా సత్కరించి ప్రఖ్యాత నాట్యగురువు డా. రమాదేవి తల్లి పేరుమీద నెలకొల్పి గత 8 సంవత్సరాలుగా నృత్యకళలో నిష్ణాతులకు అందజేస్తూన్న అవార్డు మీనాక్షి అమ్మ పురస్కారం 2023ను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. కళాశ్రీ డా. పి.రమాదేవి కూచిపూడి కళాభ్యున్నతికి చేస్తున్న సేవలు, శిష్యులను అద్భుత కళాకారులుగా తీర్చిదిద్దడంతోపాటు తల్లి మీనాక్షి అమ్మ పేరున స్థాపించి పురస్కారాన్ని గత 9ఏళ్లుగా ప్రదానం చేయడాన్ని ప్రశంసించారు.

అక్రమంగా ఉంటున్న ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలు

స్థానికుల ఫిర్యాదుతో ఖాళీ చేయించిన అధికారులు...

పంజగుట్ట, జూలై 7 (ప్రభాతవార్త): జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ హత్య సంచలనం రేపిన విషయం విదితమే. లక్ష్మీనర్సింహనగర్‌లో ఫిబ్రవరి నెలలో పుట్టా రాము తన నివాసంలో హత్యకు గురయ్యాడు. జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు జరిపి ఆ నివాసంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని గుర్తించారు.అందులో భాగంగా కోర్టు ఆదేశాల మేరకు ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, ఎస్‌హెచ్‌వో, డిఐ,సిబ్బంది పర్యవేక్షణలో మొత్తం భవనాన్ని సీజ్ చేశారు.హత్య జరిగిన ఇంట్లో నిందితురాలు ఇమాంబి ఆమె కుమార్తె ఆధ్వర్యంలో వ్యభిచార గృహం, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.పోలీసుల నివేదిక ఆధారంగా ఇంటిని ఖాళీ చేయించి సీజ్ చేయాలని సికింద్రాబాద్ ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో ఆదేశాలతో జూబ్లీహిల్స్ పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఇమాంబి అక్రమంగా ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించారు. తమ బస్తీలో ఇమాంబబి అక్రమంగా నివాసం ఉండడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు చేస్తుండడంతో ఇటీవల బస్తీవాసులు వెస్ట్‌జోన్ డీసీపీ, హైదరాబాద్ కలెక్టర్‌ను ఆశ్రయించడంతో రెవెన్యూ,పోలీసు అధికారులు హుటాహుటిన ఆ ఇంటిని ఖాళీ చేయించారు.

'అభ్యుదయ ఆదర్శదంపతుల పురస్కారాల ప్రదానం'

చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త: కులాంతర, మతాంతర వివాహ దంపతులకు 'అభ్యుదయ ఆదర్శదంపతుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఆల్ ది బెస్ట్ అకాడమి ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబోతున్నట్లు అకాడమి వ్యవస్థాపకుడు డాక్టర్ ఇఎస్ఎస్. నారాయణ మాస్టారు వివరించారు. అభ్యుదయ ఆదర్శదంపతులకు పురస్కారాలను అందించి సత్కరించాలనే సంకల్పంతో కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న అరవై జంటలను సత్కరించబోతున్నామని, ఆసక్తి కలిగి అర్హులైన వారు జూలై 5లోగా దంపతుల ఫోటో, వివాహ తేదీ వివరాలు 9652347207 పంపాలన్నారు. సమాజ వికాసానికి, కులరహిత,మతరహిత నవసమాజనిర్మాణం కోసం కులాంతర, మతాంతర, వరకట్న వ్యతిరేక ఆదర్శ వివాహం చేసుకున్న దంపతులను ప్రోత్సహించి నేటి మాజంలో వారికి సముచిత గౌరవం గుర్తింపు ఇవ్వాలనే మంచిఆశయంతోఈ పురస్కారాలను ఇవ్వబోతున్నట్లు వివరించారు.

ఆగస్టు 1న నగరంలో ఒక రోజు 'ఆటో బంద్'

సైఫాబాద్, జూలై 7 ప్రభాతవార్త: ఆర్టీఏ, పోలీస్ స్టేషన్‌లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 'మేము లంచం తీసుకోబోము' అనే బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే ఆటో డ్రైవర్ల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1న నగరంలో ఒక రోజు 'ఆటో బంద్' ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని షేక్ హ్యాండ్ ఆటో డ్రైవర్స్ జెఎసి తెలిపింది. గత పదిన్నర సంవత్సరాలుగా ఆటో మీటర్ చార్జీలు ప్రభుత్వం పెంచనందుకు నిరసనగా ఆరోజు డ్రైవర్లు ఆటో మీటర్లు దగ్ధం చేస్తారని జెఎసి హెచ్చరించింది. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ మాట్లాడుతూ పోరుగు రాష్ట్రాలతో సమానంగా ఆటో మీటర్ చార్జీలను పెంచాలని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, ఆటో ఫైనాన్స్‌ర్ల దోపిడీని అరికట్టాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యంకు సంపూర్ణ మధ్యపాన నిషేదాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

ఎస్ఐ శ్రీనివాస్ మృతికి సిఎం, డిజిపి కారణం

సైఫాబాద్, జూలై 7 ప్రభాతవార్త: కుల వేధింపులకు మృతి చెందిన దళిత ఎస్ఐ శ్రీనివాస్ మృతికి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర డిజిపిలు నైతిక బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామాలు చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. తనపై కుల వేధింపులకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్పడుతున్నారని శ్రీనివాస్ జిల్లా ఎస్పీ, రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు ఎవరు పట్టించుకోలేదన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంతిరెడ్డితో చెప్పి శ్రీనివాస్‌ను ఎస్ఐ ఉద్యోగం నుంచి తొలగిస్తానని సిఐ బెదిరించినా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం చేయడంతోనే నీతి, నిజాయితీతో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మృతి చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దళితులకు రక్షణ కరువైందని, దళిత అధికారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మృతిని తట్టుకోలేక ఆయన మేనత్త మరణించడం అత్యంత బాధకారమన్నారు. పోలీస్ శాఖలో కుల వేధింపులకు గురవుతున్న బాధితులు చనిపోవద్దని, ఆత్మరక్షణ కోసం జీవించే మానవ హక్కు రక్షణ కోసం ప్రత్యర్థులను చంపడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వార్షిక సమావేశం

నిజాంపేట్, జూలై 7, ప్రభాతవార్త : కాసాని కృష్ణ ముదిరాజ్, జెఎస్ గెలాట్ కబడ్డీ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ ఆదివారం బాచుపల్లి కాసాని కబడ్డీ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అదేవిధంగా ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్, ఆమెచూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు కాసాని వీరేష్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. వారితో పాటుగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించడం జరిగింది.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాచారం, జులై 7 ప్రభాతవార్త: నాచారంలోని వెస్లీ కోఎడ్యూకేషన్ హైస్కూల్ (టీడబ్ల్యూఏ) పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నాచారంలో ఘనంగా నిర్వహించారు. 2000....21 పదవ తరగతికి చెందిన పూర్వవిద్యార్థులు 23 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆడిపాడి సందడి చేశారు.వేర్వేరు ప్రాంతాల్లో స్థిపడిన వారు కలుసుకున్నారు. తమ వయస్సును మరిచి ఆనందంగా మాట్లాడుకుంటూ అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకొని చెప్పలేని ఆనందంతో మురిసిపోయి డ్యాన్సులు చేశారు.

ఈ గెట్‌టూగెదర్ కోసం కొందరు పూర్వ విధ్యా ర్థులు చాల కష్టపడి అందరిని ఒక వేదికపై తీసుకొచ్చారు. ఈ సంద ర్భంగా అప్పటి టీచర్లను వారు ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శివకృష్ణ, పుష్పలీల, ఇంద్ర, పంచరత్నం, ఇమాన్యువెల్, రాము, శివ దత్తుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం

జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్

ఉప్పల్, జూలై 7 ప్రభాతవార్త : దోమల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ గాంధీనగర్‌లో దోమల నివారణ, వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జోనల్ కమిషనర్‌తోపాటు, స్థానిక కార్పొరేటర్ మందముల రజితరెడ్డి, డిసి అంజనేయులు, సీనియర్ ఎంటమాలజిస్ట్ రజనీ, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ నరేష్‌రెడ్డి, శానిటేషన్ డిఇ చందన తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉంటాయని, ఇంటి ఆవరణలో పిచ్చి మొక్కలు, నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వ ద్వారానే దోమలు అవాసాలుగా చేసుకుని ప్రజలు రోగాలు వ్యాప్తి చేస్తాయని సూచించారు. కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి మాట్లాడుతూ దోమకాటుతో మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు బాకారం లక్ష్మణ్, సుక్క జీవన్, తోకట రాజు, సిల్వర్ ప్రేమ్‌కుమార్, బాకారం అరుణ్, నరసింహా, సుక్క లక్ష్మణ్, మద్దూరి కుమార్, ఎర్ర లక్ష్మణ్, బండారిఎల్లం, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, జూలై 7 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్మల నృత్యనికేతన్ గురువు విజయలక్ష్మి శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక స్తోత్రం, అన్నమాచార్య, కృతి, రామదాసు కృతి,సరస్వతి కీర్తన, తరంగం, పురందరదాసు కీర్తన, జయదేవ, అష్టపడి పదం, శివ పంకాక్షరి, మంగళహరతి తదితర అంశాలను కళాకారులు హిమశ్రీ, కావ్య, రోషిత,తన్మయి, తన్విత, కీర్తియుక, శ్రీనిధి, సంజన, చారిత్రక, సాయి మానస, మనస్వి, సాయి భవాని తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, జూలై 7, ప్రభాతవార్త : నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హెచ్ఎండిఏ రోడ్ వైండింగ్ వర్క్ కోసం 11కేవీ శ్రీహోమ్స్ కాలనీ ఫీడర్‌లోని కెఆర్‌సిఆర్ కాలనీ, ఆర్‌టిసీ కాలనీ, మల్లంపేట్ గ్రామల ప్రధాన హరదారి బాచుపల్లి సిగ్నల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాచుపల్లి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

నవరస భరితం నెలనెలా కళారాధన

నాంపల్లి, జూలై 7 ప్రభాతవార్త : శ్రీ రాధికా సంగీత నృత్య అకాడమీ గత 28 నెలలుగా నెలనెలా కళారాధన శీర్షికన కర్ణాటక సంగీతం, కూచిపూడి నృత్యప్రదర్శనలతో భారతీయ శాస్త్రీయ కళలను, కళాకారులను ప్రోత్సహించడం హర్షదాయకమని ముఖ్యఅతిథులు కళాశ్రీ డా. పి.రమాదేవి, లంక లక్ష్మీనారాయణలు ప్రశంసించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మన తెలుగు సంస్కృతిని, సంప్రదాయాల్ని కాపాడుతూ ముందుకుసాగుతున్న చిన్నారి కళాకారులను అభినందించారు.

ముఖ్యంగా కూచిపూడి నృత్యంచేసిన లాస్య, నిత్య, అనుష్క, ఉన్నతిలను ఎంతగానో అభినందించి ఆశీర్వదించారు. కార్య క్రమంలో గురువులు సాయిమురళి, తుమ్మల శైలజ, కందుకూరి యాదగిరి, నాట్యరత్న రమణిసిద్ధి పాల్గొన్నారు. చివరిగా అతిథుల చేతులమీదుగా కళాకారులను సన్మానించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పేట్ బషీరాబాద్, జూలై 7, ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం సూరారం మెయిన్ రోడ్డు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవనం పక్కన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి ఘనంగా జెండా వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ అతి త్వరలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు నడిమిదొడ్డి సలోమి, కలుమూరి కురుమయ్య టీ కిషన్, అశోక్, నిరంజన్, గడ్డం కురుమయ్య, జార్జ్, బీసీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బాడీ బిల్డింగ్ కోచ్ మీర మోతేశామ్ అలీఖాన్, జిల్లా సైన్సు అధికారి ధర్మేంద్రరావు,ఖలీల్ ఉర్ రెహ్మాన్

విద్యార్థులు కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు

జిల్లా సైన్సు అధికారి ధర్మేంద్రరావు

చార్మినార్, జూలై 7 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు సైన్సు రంగాల్లోనూ అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని హైదరాబాద్ జిల్లా సైన్సు అధికారి ధర్మేంద్రరావు అన్నారు.పాతబస్తీ చందూలాల్ బారాదరిలోని సాలార్-ఎ-మిల్లత్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో న్యూ మోడల్ హైస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని తెలిపారు. జాతీయ బాడీ బిల్డింగ్ కోచ్ మీర్ మోతేశామ్ అలీ ఖాన్ మాట్లాడుతూ నిత్యం క్రీడలు ఆడటంవల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. న్యూ మోడల్ హైస్కూల్ ఎండి ఖలీల్

ఎరుకల జాతిని సిఎం రేవంత్‌రెడ్డి దత్తత తీసుకోవాలి

సైఫాబాద్, జూలై 7 ప్రభాతవార్త : ఏలాంటి అభివృద్ధికి నోచు కొని గ్రామాలను ఆనేక మంది ప్రముఖులు దత్తత తీసుకుం టున్న నేపథ్యంలో ఎరుకల జాతి స్థితిగతులను తెలుసుకుని అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి ఎరుకల జాతిని దత్తత తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల (ఎకలవ్య) సంఘం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో పది లక్షల మందికిపైగా ఎరుకల జాతి ఉందని, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల లో ఎంతో వెనుకబడి దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుపుతున్న దని సంఘం నాయకులు ఆవే దన వ్యక్తం చేశారు. సిఎం దత్తత తీసుకుంటే ఎరుకల జాతి అభివృద్ధి చెందుతుందని వారు పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొనేటి నర్సింహా, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎరుకల జాతిని ఎవరు పట్టించుకోలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల జాతిని ఎస్టీ జాబితాలో చేర్చిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఎరుకల జాతి స్థితిగతులను, బాధలను గుర్తించి ఎకలవ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు కేటాయిస్తామని ప్రకటించారని, ఇందుకు ఎరుకల జాతి తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు చెపుతున్నామన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో కార్పోరేషన్‌కు 500 కోట్లు కేటాయించి, ఛైర్మన్‌ను, పాలక మండలిని నియమించాలని, విద్యావంతుడైన, అనుభవజ్ఞుడైన ఒక ఐఎఎస్ అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఎకలవ్య భవన్‌లో కనీస సౌకర్యాలు లేవని, ఐదు కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని, తమ యావత్ ఎరుకల

మాట్లాడుతున్న లోకిని రాజు

ఆకట్టుకున్న సంయుక్త శిష్య బృందంగానం గోష్టి

చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త: తెలుగుజాతి కీర్తిని తన గంధర్వగానంలో జగద్విదితం చేశారని ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు జివి.ప్రభాకర్ అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో సుప్రసిరి ఆర్ట్స్ అసోసియేషన్ అధినేత్రి, ప్రముఖ గాయనీ విజె.దుర్గ నిర్వహణలో సంగీత కళాసరస్వతి, పద్మవిభూషణ్ డాక్టర్‌మంగళంపల్లి బాలమురళీకృష్ణ 94వ జయంతి సందర్భంగా 'సుస్వర గానాంజలి' కార్యక్రమం జరిగింది. ప్రముఖ గాయనీ విజె.దుర్గ తన గళంలో బాలమురళీ కృష్ణ పాడిన శాస్త్రీయ సంగీత గీతాలు, అన్నమయ్య కీర్తనలు మధురంగా ఆలపించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ప్రముఖ గాయకుడు చంద్రతేజ సహగానం అందించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ విజె.దుర్గ గళంలో మాధుర్యం ఉందని ప్రశంసించారు.

సభకు అధ్యక్షత వహించిన యువ కళావాహిని సంస్థ అధినేత, వ్యాఖ్యాన వాచస్పతి లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దుర్గ సినీ ప్రముఖులు జిక్కి, భానుమతిల గళానికి సమీపంలో ఉంటుందని అన్నారు. కథక్‌కళాక్షేత్ర అధినేత పండిట్ అంజుబాబు మాట్లాడుతూ సంగీతంతో కూడి నృత్యాంశాలకు దోహదపడతాయన్నారు. ప్రముఖ రంగస్థలనటుడు భాగిశాస్త్రి అతిథులను సత్కరించారు.

మౌళిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత

- మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్

నార్సింగి, జూలై 7 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మౌళిక వసతుల కలనపనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నామని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో రూ.35.లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరీబులుండే ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యాలు మెరుగు పరుస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని, కుల,మత,పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. కార్పోరేటర్లు అందరి సహకారంతో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్థానిక కార్పోరేటర్లకు తెలుపాలని, వెనువెంటనే స్పందించి సరైన నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం సమయంలో అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలంతా కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్, ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు ధన్నాడ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు,ఉపాధ్యక్షులు సాయినాథ్, సంయుక్త కార్యదర్శి మల్లేష్, సలహాదారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL-MALKAJGIRI-DISTRICT. AT; MEDCHAL.
FILE NO: A.A.C.F.NO: 679 OF 2022.
BETWEEN:
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) **Dr. A.S.Rao Nagar Branch,** Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr. Asgar Abbas, S/o Md.Mazhar Hussain, aged about 40 years. **...DISPUTANT**
AND
1. Mr. T. Sandeep Kumar, S/o T. Venkatesh, aged about.24 years, Occ: Police Constable-3785, O/o, AR Hyderabad City Police, Security Wing, INT., T.S. R/o, H.No. 9-160/9/29/11, Plot.No.1-1-286, Bajrang Nagar, Balaji Nagar, Jawahar Nagar, Shameerpet, Medchal-Malkajgiri-Dist-87.
2. Mr. Neerudu Mahesh, S/o, Neerudu Shankar, aged about.29 years, Occ: Police Constable-10545, O/o, AR Hyderabad City Police, Security Wing, INT., T.S. R/o,H.No.5-76/5/3, H.S.Darga, Raidurgam, Serilingam pally, Ranga Reddy.Dist-500008.
3. Mr. G. Kirthi Kumar, S/o, G. Bikshapathi, aged about.33 years, Occ: Police Constable-3947, O/o, Hyderabad City Police, Security Wing, INT., T.S. R/o,H.No.13-4-239/9/A/120, Karsic Nagar, Jiyaguda, Hyderabad-500006.
4. Mr. T. Nagaraju, S/o, T. Mahender, aged about.33 years, Occ: Police Constable-9795, O/o, AR Hyderabad City Police, Security Wing, INT., T.S. R/o,H.No.2-3/4, Sri Ram Nagar Colony, . Balaji Nagar, Jawahar Nagar, Shameerpet, Medchal-Malkajgiri-Dist-87.
5. Mr. D. Raj Kumar, S/o, D.Bheemraj, aged about.34 years, Occ: Tech-II, O/o, SSE/C & W, Lallaguda, S C Rly, Secunderabad. Pf.No. 2432800808. Bill.No.0906870. R/o, H.No. 1215/3, Rly Qtrs, Hamal Basthi, Chilkalguda, Secunderabad-500025. **....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.3,69,875-00 (Three Lakhs Sixty Nine Thousand Eight Hundred and Seventy Five Only).** the same is posted to Date: **20-07-2024** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o, DISTRICT REGISTRAR OF CHITS/ Arbitrator, Medchal-Malkajgiri-DISTRICT. P.B.S Kapardhi Towers, Reliance Fresh Supermarket Upstair, 2nd Floor, Beside Venkateshwara Theatre, At: Medchal at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
SANJAY CHILAKAMARRI
ADVOCATE, (AP/292/1991)
Room.No.15, 2nd Floor, Srinath Commercial Complex, S.D.ROAD, SECUNDERABAD-03.
Mobile.No.9848012870
sanadv@hotmail.com.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL-MALKAJGIRI-DISTRICT. AT; MEDCHAL.
